ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాల్లో విజ్ఞాన్ పత్రికకు విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 9951775293

VIGNAN PATRIKA

APTEL/2024/89102

# విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)


సంపుటి : 02 సంచిక : 39 ఎడిటర్ : కలికి ఉదయ్ కుమార్ రెడ్డి శనివారం 07 మార్చి 2026 పేజీలు : 04 వెల : 02



## ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఈడీ దూకుడు

- రూ.441.63 కోట్ల విలువైన ఆస్తులు అటాచ్
- కెసిరెడ్డి రాజశేఖర రెడ్డి కుటుంబం, బూనేటి చాణక్య ఆస్తుల జప్తు
- డిస్టిలరీల నుంచి 15 నుంచి 20 శాతం ముడుపులు వసూలు చేశారని ఆరోపణ
- పారదర్శక విధానాన్ని మార్చి మాన్యువల్ విధానంతో అక్రమాలు
- 'సిగ్నల్' వంటి యాప్స్ ద్వారా రహస్య సంభాషణలు నడిపిన సిండికేట్

ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసు దర్యాప్తులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితులుగా ఉన్న కెసిరెడ్డి రాజశేఖర రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, ఇతర నిందితులకు చెందిన రూ.441.63 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేస్తున్నట్లు శుక్రవారం ఈడీ అధికారికంగా ప్రకటించింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద ఈ ఆస్తులను జప్తు చేశారు.



## 13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

- కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం
- పిల్లలు సోషల్ మీడియా వినియోగంపై సీఎం చంద్రబాబు అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు
- 13 ఏళ్ల లోపువారు సామాజిక మాధ్యమాలు వాడకుండా నిషేధిస్తున్నామని 16 ఏళ్ల వారి విషయంపైనా ఆలోచిస్తున్నామని వెల్లడి
- ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో పిల్లలు సోషల్ మీడియా వినియోగించడంపై దావోస్‌లో వెల్లడించిన మంత్రి లోకేశ్

ఏపీలో 13 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాను బ్యాన్ చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో మంత్రి నారా లోకేశ్ దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇప్పుడు తాజాగా సీఎం చంద్రబాబు అసెంబ్లీలో పిల్లలు సోషల్ మీడియా వినియోగించకుండా నిషేధం విధించనున్నట్లు తెలిపారు.

## ఇరాన్ భీకరపోరు

### ఇజ్రాయిల్, అమెరికన్ స్థావరాలపై క్షిపణుల వర్షం

- ★ గల్ఫ్ దేశాల పైనా విరుచుకుపడిన టెహ్రాన్
- ★ లెబనాన్‌లో ఇజ్రాయిల్‌ను అడ్డుకుంటున్న హిజ్బొల్లా
- ★ టెహ్రాన్, బీరుట్‌పై భారీగా ఇజ్రాయిల్ బాంబు దాడులు
- ★ 200 మంది చిన్నారులు బలి
- ★ ఇప్పుడప్పుడే భూతల దాడులు జరపం : ట్రంప్
- ★ దీర్ఘకాల యుద్ధానికి సిద్ధం : ఇరాన్
- ★ అందులో మా సాయం లేదు : భారత్
- ★ పార్లమెంటులో చర్చించాలి : కాంగ్రెస్ డిమాండ్
- ★ కేరళీయుల ప్రయాణ కష్టాలు తీర్చండి : పినరయి
- ★ ఇరాన్ నావికులకు శ్రీలంక ఆశ్రయం
- ★ మానవతావాద అత్యవసర పరిస్థితి : ఐరాస

మధ్యప్రాచ్యంలో నివసిస్తున్న ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా పోతోంది. వరుసగా ఏడో రోజు కూడా భీకర పోరు సాగింది. రక్షణ వ్యవస్థలే లక్ష్యంగా ఇరాన్ వైపు నుంచి ఇజ్రాయిల్ పైకి క్షిపణులు దూసుకొచ్చాయి. దీంతో ప్రజలకు మొబైల్ ఫోన్ల ద్వారా అత్యవసర హెచ్చరికలు జారీ చేశారు. సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు.

అటు గల్ఫ్ దేశాలపైకూడా ఇరాన్ దాడులు కొనసాగుతున్నాయి. దుబాయిపై క్షిపణి దాడులు జరిగే అవకాశాలు ఉండడంతో ప్రజలను అప్రమత్తం చేశారు. టెహ్రాన్‌పై ప్రయోగించిన రెండు డ్రోన్లను ఇరాన్ సైన్యం కూల్చివేసింది. జోర్డాన్‌లోని ఇర్బిత్ నగరంపై ఇరాన్ డ్రోన్ల దాడి చేసింది. వీటిలో అనేక డ్రోన్లను జోర్డాన్ గగనతల రక్షణ వ్యవస్థ అడ్డుకొంది. రియాద్‌కు తూర్పు వైపున ఇరాన్ ప్రయోగించిన మూడు డ్రోన్లను కూల్చివేశామని సౌదీ అరేబియా చెప్పింది. కాగా ఇజ్రాయిల్ వాణిజ్య కేంద్రం టెల్ అవీవ్‌లో శుక్రవారం అనేక పేలుడు శబ్దాలు విన్పించాయి. ఇరాన్ తాజాగా ప్రయోగించిన క్షిపణులను కనుగొన్నామని ఇజ్రాయిల్ తెలిపింది. ఇజ్రాయిల్, అమెరికా సేనల దాడిలో ఇరాన్‌లో 3,600కు పైగా నివాస గృహాలు, వాణిజ్య-సేవా కేంద్రాలు, మందుల దుకాణాలు దెబ్బతిన్నాయని రెడ్‌క్రాస్ చెప్పింది. రెడ్ క్రిసెంట్‌కు చెందిన తొమ్మిది భవనాలకు కూడా నష్టం వాటిల్లింది.



## కర్ణుడిలా నేనూ మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డాను : సీఎం రేవంత్ రెడ్డి



- ♦ భవిష్యత్తులో మాదిగల హక్కులకు చట్టబద్ధత కల్పిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి
- ♦ గత ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలను ఇచ్చిందంటూ ధ్వజం
- ♦ మాదిగలు కూడా ఐఏఎస్, ఐపీఎస్, ఎంపీ, ఎమ్మెల్యేలు అవ్వాలని ఆశాభావం
- ♦ మాదిగల హక్కులకు చట్టబద్ధత కల్పిస్తాం
- ♦ విద్యకు మా ప్రభుత్వం పెద్దపీట వేసింది
- ♦ ప్రజలకు ఇవ్వగలిగే ఆస్తి చదువొక్కటే
- ♦ అందరం కలిసి కట్టుగా పనిచేయాలి
- ♦ మూసీ చుట్టూ నైట్ టూరిజం అభివృద్ధి చేస్తాం

మాదిగల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మద్దతిస్తూ అండగా నిలిస్తే మరింత ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ శిల్పకళావేదికలో ఏర్పాటు చేసిన మాదిగ ఉద్యోగుల సమన్వయ కమిటీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అధికార దుర్వినియోగానికో మూటలు సంపాదించుకోవడానికో రాజకీయాల్లోకి రాలేదని చెప్పుకొచ్చారు.

## 50 యుద్ధ విమానాలతో ఖమేనీ బంకర్ ను ధ్వంసం చేశాం: ఐడీఎఫ్

- ♦ ఇరాన్ పై తాజాగా జరిగిన దాడిలో పాల్గొన్న 50 యుద్ధ విమానాలు
- ♦ టెహ్రాన్ లోని భూగర్భ బంకర్ పై ఇజ్రాయెల్ భీకర దాడి
- ♦ ఆపరేషన్ రోర్ ఆఫ్ ది హారియర్ పేరుతో ఇజ్రాయెల్ సైనిక చర్య
- ♦ ఇరాన్ కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థ దెబ్బతిన్నట్లు ఐడీఎఫ్ ప్రకటన

ISRAEL DEFENSE FORCES

## ఆత్మశుద్ధికి, సోదరభావానికి ప్రతీక రంజాన్ : కేంద్రమంత్రి పెమ్మసాని

- గుంటూరు మేయర్ ఆధ్వర్యంలో కన్నుల పండువగా 'ఇఫ్తార్ విందు'
- ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసిన డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్
- స్వయంగా వడ్డించి.. ఆత్మీయతను చాటుకున్న కేంద్రమంత్రి



**గుంటూరు మార్చి 06** నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర(నాని) ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కన్నులవిందుగా జరిగింది, ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరులోని స్వామి థియేటర్ సమీపంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ తో కలిసి పెమ్మసాని ఇఫ్తార్ విందులో శుక్రవారం సాయంత్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసం ఆత్మపరిశీలనకు, ఉపవాస దీక్ష ద్వారా ఆత్మశుద్ధికి, పరస్పర సహకారానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

# భారత్‌లో ఇరాన్ నౌక

వసతి సౌకర్యం కూడా కల్పించినట్లు అధికారులు వెల్లడించారు. ఇటీవల విశాఖ వేదికగా జరిగిన ఇంటర్నేషనల్ ఫ్లీట్?కు ఇరాన్?కు చెందిన నౌక ఐరిస్ లావన్ వచ్చింది. అయితే తిరుగు ప్రయాణంలో నౌకలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో కొచ్చిలో దీన్ని నిలిపేందుకు అనుమతి ఇవ్వాలని ఇరాన్? ఫిబ్రవరి 28న భారత ప్రభుత్వాన్ని కోరినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. అందుకు మార్చి 1నే అనుమతి లభించిందని అధికారులు తెలిపారు. దీంతో ఐరిస్ లావన్ మార్చి 4న కొచ్చి ఓడరేవుకు చేరింది. కాగా, ఇటీవల శ్రీలంక తీరంలో ఇరాన్‌కు చెందిన మరో యుద్ధనౌక ఐరిస్ డెనాపై దాడి జరిగింది. మిలన్?లో భారత్? నిర్వహించిన నావికా విన్యాసంలో పాల్గొని వెళ్తున్న ఇరాన్? నౌకపై అమెరికా శ్రీలంక తీరంలో దాడి చేసింది. ఈ ప్రమాద సమయంలో నౌకలో 180 సిబ్బంది ఉండగా, అందులో 87 మంది మృతి చెందారు. మిగిలిన వాళ్లను శ్రీలంక నేవీ అధికారులు బయటకు తీశారు. ఈ ఐరిస్ దేనాను అమెరికా జలాంతర్గామి ముంచివేయడానికి కొన్ని రోజుల ముందే భారత్?కు ఐరిస్ లావన్?ను నిలుపుకునేందుకు ఇరాన్? నుంచి అభ్యర్థన వచ్చింది.

13 ఏళ్ల లోపు పిల్లలకు

# సోషల్ మీడియా నిషేధం

ఇప్పటికే కర్ణాటక సీఎం సిద్ధరామయ్య తమ రాష్ట్రంలోని 16 ఏళ్లలోపు పిల్లల సోషల్ మీడియా వాడకంపై నిషేధం విధిస్తున్నట్లు తాజాగా వెల్లడించారు. పిల్లలు మొబైల్ ఫోన్ వ్యసనం బారినపడకుండా అడ్డుకోవడానికే ఈ ముందుజాగ్రత్త చర్యను చేపడుతున్నట్లు తెలిపారు. పిల్లలు సోషల్ మీడియా వినియోగంపై సీఎం చంద్రబాబు అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు. 13 ఏళ్లలోపు వారు సోషల్ మీడియా ఉపయోగించకుండా నిషేధం విధించనున్నట్లు వెల్లడించారు. ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. 13 ఏళ్ల లోపు వారికి సంబంధించి సోషల్ మీడియా బ్యాన్ చేస్తే బాగుంటుందని ఆ వయసు లోపు వారికి సోషల్ మీడియా అందుబాటులో లేకుండా చేసే కార్యక్రమానికి 90 రోజుల్లో శ్రీకారం చుడతామని స్పష్టం చేశారు. 13-16 ఏళ్లలోపు వారికి సంబంధించి ఏం చేయాలన్నదానిపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సోషల్ మీడియా వల్ల మన పిల్లలు నష్టపోకూడదని. దానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. టెక్నాలజీని వాడుకుంటే ఆయుధంగా పనిచేస్తుందని, బానిసైతే జీవితాలు నాశనమవుతాయని అన్నారు.

**దావోస్‌లో వెల్లడించిన మంత్రి లోకేశ్:** ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో పిల్లలు సోషల్ మీడియా వినియోగించడంపై మంత్రి నారా లోకేశ్ అభిప్రాయాన్ని వెల్లడించారు. అలానే కొద్ది రోజుల క్రితం సచివాలయంలో నిర్వహించిన మంత్రులు, కార్యదర్శుల సదస్సులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ బాలబాలికలు సోషల్ మీడియా వినియోగించకుండా నియంత్రించేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వినియోగంపై ప్రత్యేక చట్టం తీసుకొస్తామని ప్రకటించారు. సోషల్ మీడియా అడ్డం పెట్టుకుని అసభ్య దూషణలతో వ్యక్తిత్వ హననానికి పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. గతంలో అసభ్య పదజాలంతో రెచ్చిపోయిన వారిని వదిలిపెట్టకుండా నియంత్రించగలిగామని గుర్తు చేస్తూ మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలని, ఏపీని అత్యంత సురక్షిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఈడీ దూకుడు

ఈడీ తెలిపిన వివరాల ప్రకారం.. జప్తు చేసిన ఆస్తుల్లో కెసిరెడ్డి రాజశేఖర రెడ్డి, బూనేటి చాణక్య, దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి తదితరులకు చెందిన బ్యాంక్ బ్యాలెన్సులు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, భూములు, ఇతర స్థిరాస్తులు ఉన్నాయి. ఏపీలో 2019కి ముందు మద్యం వ్యాపారం పారదర్శకంగా, డిజిటల్ ట్రాకింగ్‌తో జరిగేదని, అయితే ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం కావాలనే ఆటోమేటెడ్ విధానాన్ని రద్దు చేసి మాన్యువల్ విధానాన్ని తీసుకొచ్చిందని ఈడీ పేర్కొంది. ఈ కొత్త విధానం ద్వారా అధికారులకు విచక్షణాధికారాలు కట్టబెట్టి, తమకు నచ్చిన బ్రాండ్లకు అనుకూలంగా వ్యవహరించారని దర్యాప్తులో తేలింది. ఆర్డర్లు ఇవ్వాలంటే 15 నుంచి 20 శాతం ముడుపులు ఇవ్వాలని డిస్టిలరీలను సిండికేట్ సభ్యులు డిమాండ్ చేశారని, నిరాకరించిన వారి చెల్లింపులు నిలిపివేశారని ఈడీ ఆరోపించింది. ఈ అక్రమాల వల్ల ప్రభుత్వ ఖజానాకు దాదాపు రూ.3,500 నుంచి రూ.4,000 కోట్ల నష్టం వాటిల్లిందని అంచనా వేసింది. వసూలు చేసిన ముడుపులను హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో దాచిపెట్టి, అక్కడి నుంచి తరలించినట్లు గుర్తించారు. ఈ వ్యవహారంలో కీలక నిందితులు 'సిగ్నల్ వంటి ఎన్‌క్రిప్టెడ్ యాప్స్ ద్వారా సంభాషణలు జరిపారని, దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని ఈడీ స్పష్టం చేసింది.

# దేశానికి మార్చి చివరికల్లా నక్సలిజం నుంచి విముక్తి: అమిత్ షా

సీఐఎస్?ఎఫ్ కీలకపాత్ర పోషించిందన్నారు. ఒడిశా కటక్?జిల్లాలోని ముండలిలో జరిగిన సీఐఎస్?ఎఫ్ 57వ వార్షికోత్సవంలో పాల్గొన్న అమిత్ షా తిరుపతి నుంచి పశుపతి వరకు రెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని కలలు కనేవారి కలలను భద్రతా దళాలు కల్లలు చేశాయన్నారు.

**దేశ అభివృద్ధికి అంతర్గత భద్రత ఎంతో ముఖ్యం : షా**

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్? మారాలంటే అంతర్గత భద్రత చాలా కీలకమని అమిత్? షా పేర్కొన్నారు. దేశంలోని కీలక ప్రాంతాల్లో సీఐఎస్ఎఫ్ దళాలు పటిష్ఠ భద్రతను కల్పిస్తూ ఆర్థిక అభివృద్ధికి సహకరిస్తున్నాయని చెప్పారు. దేశంలోని వివిధ జలాశయాలు, పరిశ్రమలు, విమానాశ్రయాలు, పార్లమెంట్ వంటి ముఖ్యమైన ప్రాంతాలకు రక్షణను అందిస్తున్నాయని చెప్పారు. అయితే, దేశంలో శాంతి వాతావరణం నెలకొన్నప్పుడే ఆర్థిక వృద్ధి సాకారమవుతుందని షా చెప్పుకొచ్చారు. అదేవిధంగా, దేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలంటే పరిశ్రమల అభివృద్ధి అవసరమని షా నొక్కి చెప్పారు. అయితే, ఆ బాధ్యతను సీఐఎస్ఎఫ్ సమర్థంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు.

**సీఐఎస్ఎఫ్ సేవలను ప్రశంసించిన అమిత్ షా**

ఇదిలా ఉండగా, సీఐఎస్ఎఫ్ స్థాపించి 56 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఆ దళాలు సాధించిన పురోగతిని అమిత్ షా ప్రశంసించారు. సీఐఎస్ఎఫ్ చిన్న స్థాయిలో ప్రారంభమై, ప్రస్తుతం పారిశ్రామిక భద్రత రంగంలో అగ్రస్థానానికి చేరుకుందని కొనియాడారు. దేశ చరిత్రలో ధైర్యం, త్యాగం, అంకితభావంతో ఈ దళం ప్రతి సవాల్‌ను సమర్థంగా ఎదుర్కొందని, దృఢ సంకల్పాన్ని ప్రదర్శించిందని పేర్కొన్నారు. సీఐఎస్?ఎఫ్? లేకుండా దేశ పారిశ్రామిక అభివృద్ధి దార్శనికతను ఊహించలేమన్నారు. మరోవైపు, దేశంలోని అన్ని ఓడరేవుల భద్రతా బాధ్యతలను సీఐఎస్ఎఫ్‌కు అప్పగించాలని ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో ప్రైవేట్ పరిశ్రమలకు కూడా హైబ్రిడ్ విధానంలో భద్రత అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కర్ణుడిలా నేనూ మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డాను : సీఎం రేవంత్ రెడ్డి

ఈ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహా, మాదిగ సామాజిక వర్గ ఉద్యోగులు పాల్గొన్నారు.

**మాదిగల హక్కులకు చట్టబద్ధత కల్పిస్తాం :** భవిష్యత్తులో మాదిగ, మాదిగ ఉపకులాల హక్కులకు చట్టబద్ధత కల్పిస్తానని రేవంత్ రెడ్డి తెలిపారు. మీరు బాధ్యతతో వ్యవహరిస్తేనే అనుకున్న న్యాయాన్ని చేయగలుగుతానని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంక్షేమ ఫలాలు అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రగతి ప్రణాళికలో నిర్లక్ష్యంగా ఉండవద్దని అధికారులకు సూచించారు. మీ సమస్యలు పరిష్కరించేటప్పుడు అడ్డుకునే వారిని మీరే నిలువరించాలంటూ ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. పన్నుల సక్రమంగా వసూలు చేసి ఖజానా నింపితే పేదలకు మేలు జరుగుతుందని అన్నారు.

**విద్యకు మా ప్రభుత్వం పెద్దపీట వేసింది :** అట్టడుగు స్థాయిలో ఉన్న మాదిగ, ఉపకులాల అభివృద్ధే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. 'ప్రజా ప్రభుత్వం-ప్రగతి ప్రణాళిక' పేరుతో చేపట్టిన 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమావేశంలో పాల్గొన్న ఉద్యోగులకు పిలుపునిచ్చారు. రాష్ట్రాభివృద్ధికి అందరూ ముందుండాలన్న సీఎం అందుకు విద్య కీలక పాత్ర పోషిస్తుందని చెప్పుకొచ్చారు. విద్యకు తమ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, అందరూ చదువుకుని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతిలోపు మాదిగల సమస్యలు తీర్చేందుకు నిధులిస్తామని, నివేదికలు సిద్ధం చేయాలని సీఎస్?కు రేవంత్ రెడ్డి ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎంను మాదిగ కులాల నేతలు సన్మానించారు.

# ఆత్మశుద్ధికి, సోదరభావానికి ప్రతీక రంజాన్ : కేంద్రమంత్రి పెమ్మసాని

రంజాన్ మాసం మనిషిలో సహనం, దాతృత్వం, సోదరభావం పెంపొందించే పవిత్ర సమయం అని చెప్పారు. ముస్లిం సోదరులకు స్వయంగా ఇఫ్తార్ విందును వడ్డించడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని, వారితో కలిసి ఇఫ్తార్ స్వీకరించడం సోదరభావానికి నిదర్శనమని అన్నారు. సమాజంలో సామరస్యాన్ని, పరస్పర గౌరవాన్ని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో ఆత్మీయంగా నిర్వహించిన గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర ని ఆయన అభినందించారు.

# ఇరాన్ భీకరపోరు

## ఇజ్రాయిల్, అమెరికన్ స్థావరాలపై క్షిపణుల వర్షం

మరోవైపు హెజ్బొల్లా కూడా దాడులను తీవ్రతరం చేసింది. దక్షిణ లెబనాన్‌లోని ఖియామ్ పట్టణం వైపు వస్తున్న ఇజ్రాయిల్ సైనిక వాహనాలపై దాడి చేసింది. పశ్చిమాసియాలో సైనిక, ఆర్థిక మౌలిక సదుపాయాలను ధ్వంసం చేస్తామని ఇరాన్ హెచ్చరికలు జారీ చేసింది. ఈ యుద్ధం ఆర్థిక మార్కెట్లను కుదిపివేసిందని చెప్పింది. కాగా అమెరికా, ఇజ్రాయిల్‌లతో యుద్ధం మొదలైన తర్వాత మొదటిసారిగా ఇరాన్ ప్రజలు పెద్ద ఎత్తున టెహ్రాన్‌లోనూ, దేశంలోని వివిధ ప్రాంతాలలోనూ శుక్రవారం ప్రార్థనలు జరిపారు. అటు ఇజ్రాయిల్, అమెరికా సేనలు ఇరాన్‌పై దాడులను ఉధృతం చేశాయి. ఇరాన్ రాజధాని టెహ్రాన్, లెబనాన్ రాజధాని బీరుట్‌పై బాంబుల వర్షాన్ని కురిపించాయి. షిరాజ్ నగరంలోని నివాస ప్రాంతంపై జరిగిన దాడిలో 20 మంది మరణించగా 30 మంది గాయపడ్డారు. సెంట్రల్ టెహ్రాన్‌లో ఇరాన్ సైన్యానికి చెందిన మిలిటరీ అకాడెమీపై దాడి జరిగినట్లు తెలుస్తోంది. గురువారం రాత్రి ఇరాన్ ప్రయోగించిన ఆరు బాలిస్టిక్ క్షిపణులను నేలకూల్చామని ఇజ్రాయిల్ సైన్యం తెలిపింది. లెబనాన్ రాజధాని బీరుట్ దక్షిణ శివారు ప్రాంతాలలోని హెజ్బుల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయిల్ సైన్యం కనీసం 11 వైమానిక దాడులు జరిపింది. కాగా ఇరాన్‌కు చెందిన డ్రోన్ వాహక నౌకపై అమెరికా దాడి చేసినట్లు సమాచారం. తమ సైన్యం తొలి దశ పోరులో శత్రువులను ఆశ్చర్యకరమైన దెబ్బ తీసిందని, తదుపరి దశలో మరిన్ని ఆశ్చర్యకరమైన ఘటనలు జరగబోతున్నాయని ఇజ్రాయిల్ రక్షణ దళాల అధిపతి లెఫ్టినెంట్ జనరల్ ఇయాల్ జమీర్ తెలిపారు. ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలను, క్షిపణి లాంఛర్లను పెద్ద ఎత్తున నష్టపరిచామని ఇజ్రాయిల్ సైన్యం తెలిపింది. టెహ్రాన్‌పై దాడులను ఉధృతం చేస్తామని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సేథ్ హెచ్చరించారు. కాగా తన సరిహద్దు ప్రాంతంలోని విమానాశ్రయాన్ని, పాఠశాలను లక్ష్యంగా చేసుకొని ఇరాన్ దాడులు జరపడంతో ఆ దేశం నుంచి దౌత్య సిబ్బందిని వెనక్కి రప్పిస్తున్నామని అజర్‌బైజాన్ తెలిపింది.

**200 మంది చిన్నారులు బలి**

మధ్యప్రాచ్యంలో జరుగుతున్న యుద్ధం అనేక మంది చిన్నారుల ప్రాణాలను బలిగొంటోంది. ఘర్షణలు ప్రారంభమైనప్పటి నుంచి 200 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ఒక్క ఇరాన్‌లోనే 181 మంది చనిపోయారు. లెబనాన్‌లో ఏడుగురు, ఇజ్రాయిల్‌లో ముగ్గురు, కువైట్‌లో ఒకరు మృత్యువాత పడ్డారు.

**ఇప్పుడప్పుడే భూతల దాడులు జరపం :ట్రంప్**

ఇరాన్‌పై ఇప్పుడప్పుడే భూతల దాడులు జరపబోమని, దాని గురించి ఆలోచించడమే వృథా అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. అమెరికా, ఇజ్రాయిల్ సేనలు భూతల దాడులకు దిగితే వినాశనం తప్పదంటూ ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ చేసిన హెచ్చరికలపై ఆయన స్పందించారు. ఇరాన్ ఇప్పటికే పూర్తిగా నష్టపోయిందని, దాని సైనిక సామర్థ్యం బాగా బలహీనపడిందని చెప్పారు. 'వారు తమ నౌకాదళాన్ని కోల్పోయారు. వారు కోల్పోవాల్సిందంతా ఇప్పటికే కోల్పోయారు' అని అన్నారు.

**దీర్ఘకాల యుద్ధానికి సిద్ధం : ఇరాన్**

దీర్ఘకాల యుద్ధానికి ఇరాన్ పూర్తి సంసిద్ధంగా ఉన్నదని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) తెలిపింది. ఇప్పటి వరకూ యుద్ధంలో వాడని అత్యాధునిక ఆయుధాలను త్వరలోనే ఉపయోగిస్తామని బ్రిగేడియర్ జనరల్ అలీ మహమ్మద్ నెయినీ చెప్పారు. తదుపరి దాడులలో ఇరాన్ శత్రువులకు 'బాధాకరమైన ఎదురు దెబ్బలు' తప్పవని హెచ్చరించారు.

**అందులో మా సాయం లేదు : భారత్**

శ్రీలంక తీరంలో ఇరాన్‌కు చెందిన నౌకపై అమెరికా జరిపిన దాడికి తాము సహకరించినట్లు వచ్చిన వార్తలను భారత్ తోసిపుచ్చింది. ఇలాంటి వార్తలు నిరాధారమైనవని నౌకాదళానికి చెందిన సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. అమెరికా అధికారులకు కానీ, సైన్యానికి కానీ భారత్ ఎలాంటి సాయం అందించలేదని ఆయన స్పష్టం చేశారు. భారత్-అమెరికా మధ్య ప్రస్తుతం ఉన్న కమ్యూనికేషన్, లాజిస్టిక్ ఒప్పందాలు అలాంటి పరిస్థితులకు వర్తించబోవని అన్నారు.

కాగా పశ్చిమాసియాలో తలెత్తిన సంక్షోభం కారణంగా ఇబ్బంది పడుతున్న దేశీయ ఎగుమతిదారులకు అన్ని రకాలుగా సాయం చేస్తామని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయుష్ గోయల్ చెప్పారు. రోజువారీ సమీక్ష నిమిత్తం ప్రభుత్వం అంతర్ మంత్రిత్వ బృందాన్ని ఏర్పా టు చేసిందని తెలిపారు. ఇదిలావుండగా ఖమేనీ మృతికి సంతాప సూచకంగా న్యూఢిల్లీ లోని తన రాయబార కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఇరాన్ అవనతం చేసింది. రాయబా ర కార్యాలయంలో సంతాప సమావేశాన్ని నిర్వహించింది. ఈ ప్రార్థనా సమావేశానికి ఎంపీ కపిల్ సిబల్ హాజరయ్యారు. రైసినా డైలాగ్ సందర్భంగా న్యూఢిల్లీలో శుక్రవారం ఇరాన్ విదేశాంగ మంత్రి సయీద్ ఖటీబ్‌జాదెహ్ తో సమావేశమయ్యానని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చెప్పారు.

**పార్లమెంటులో చర్చించాలి : కాంగ్రెస్ డిమాండ్**

రెండో విడత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు వచ్చే వారం ప్రారంభమవుతున్న నేపథ్యంలో పశ్చిమాసియా పరిస్థితిపై పూర్తి స్థాయి స్వల్ప కాలిక చర్చ నిర్వహించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ప్రభుత్వం తరపున ఓ ప్రకటన చేసినంత మాత్రాన సరిపోదని అభిప్రాయపడింది. అంతర్జాతీయ వ్యవహారాల విషయంలో భారత్ అనుసరిస్తున్న ప్రస్తుత వైఖరి ఇంత బలహీనంగా ఎన్నడూ లేదని కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేష్ విమర్శించారు.

**కేరళీయుల ప్రయాణ కష్టాలు తీర్చండి : పినరయి**

యుద్ధం కారణంగా పశ్చిమాసియా నగరాలలో చిక్కుబడిపోయిన కేరళ వాసుల ప్రయాణ కష్టాలు తీర్చాలని, ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రధాని నరేంద్ర మోడీని కోరారు. పశ్చిమాసియా దేశాలలో ప్రవాస కేరళీయులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన ఓ లేఖ ద్వారా ప్రధాని దృష్టికి తెచ్చారు. 'స్వదేశానికి తిరిగి వచ్చే అవకాశం లేక అనేక మంది ప్రవాసీలు ఇబ్బందులు పడుతున్నారు. ఆయా దేశాల నుంచి తగినన్ని విమానాలు నడవడం లేదు. దీంతో కేరళీయులు సహా వేలాది మంది భారతీయులు అక్కడే చిక్కుబడిపోయారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని విమాన సర్వీసులు పెంచేలా చూడాల్సి ఉంది' అని గురువారం రాసిన లేఖలో పినరయి తెలిపారు.

**ఇరాన్ నావికులకు శ్రీలంక ఆశ్రయం**

ఇరాన్ నౌకపై అమెరికా ప్రాణాంతక టార్పెడో దాడి చేసి సముద్రంలో పేల్చివేసిన నేపథ్యంలో ఆ దేశానికే చెందిన మరో నౌకలోని సిబ్బందికి శ్రీలంక ఆపన్నహస్తం అందించింది. అమెరికా దాడి నుంచి తమను కాపాడాలంటూ 200 మంది ఇరాన్ నావికులు చేసిన అభ్యర్థనపై స్పందించిన శ్రీలంక ప్రభుత్వం వారికి ఆశ్రయం కల్పించింది. 'మా ప్రాణాలు ఎలాంటివో వారివీ అలాంటివే' అని శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిశనాయకే చెప్పారు. ఆపన్నుల ప్రాణాలను కాపాడడానికే ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

**మానవతావాద పరిస్థితి : ఐరాస**

పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభాన్ని 'మానవతావాద అత్యవసర పరిస్థితి'గా ఐక్యరాజ్యసమితికి చెందిన శరణార్థి సంస్థ ప్రకటించింది. దీనిపై వెంటనే స్పందించాల్సిన అవసరం ఉన్నదని నొక్కి చెప్పింది. కాగా అన్ని పక్షాలు వెనక్కి తగ్గి శాంతి స్థాపనకు అవకాశం ఇవ్వాలని ఐరాస హక్కుల చీఫ్ ఓల్కర్ టర్క్ కోరారు.

# 50 యుద్ధ విమానాలతో ఖమేనీ బంకర్ ను ధ్వంసం చేశాం: ఐడీఎఫ్

ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ఉపయోగించే భూగర్భ బంకర్ ను ఇజ్రాయెల్ దళాలు ధ్వంసం చేశాయి. తాజా దాడిలో దాదాపు 50 యుద్ధ విమానాలు పాల్గొన్నాయని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) శుక్రవారం అధికారికంగా వెల్లడించింది. 'ఆపరేషన్ రోర్ ఆఫ్ ది హారియర్' పేరుతో ఈ దాడిని నిర్వహించినట్లు తెలిపింది. ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ విభాగం అందించిన పక్కా సమాచారంతో, టెహ్రాన్ నడిబొడ్డున ఉన్న లీడర్ షిప్ కాంప్లెక్స్ కింద నిర్మించిన భారీ భూగర్భ బంకర్ ను లక్ష్యంగా చేసుకుని ఈ వైమానిక దాడులు జరిగాయి. అత్యవసర సమయాల్లో యుద్ధ కార్యకలాపాలు నిర్వహించడానికి, తమ మిలిటరీ ప్లాన్స్ అమలు చేయడానికి ఇరాన్ పాలకులు ఈ బంకర్ ను ఎన్నో ఏళ్ల పాటు శ్రమించి నిర్మించుకున్నారని ఐడీఎఫ్ పేర్కొంది. అనేక వీధులకు విస్తరించి ఉన్న ఈ బంకర్ లో సీనియర్ అధికారుల కోసం మీటింగ్ రూమ్ లు, ఎంట్రీ పాయింట్లు ఉన్నాయని, దీనిని ఖమేనీ వినియోగించుకునేలోపే ధ్వంసం చేశామని ఇజ్రాయెల్ సైన్యం వివరించింది. ఖమేనీ హతం తర్వాత కూడా ఇరాన్ సీనియర్ అధికారులు ఈ కాంప్లెక్స్ ను వినియోగిస్తున్నారని ఐడీఎఫ్ తెలిపింది. ఈ దాడి ద్వారా ఇరాన్ అత్యంత కీలకమైన కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థను దెబ్బతీశామని, ఇది ఆ దేశ మిలిటరీ సామర్థ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొంది. ఇరాన్ లోనే అత్యంత కట్టుదిట్టమైన భద్రత కలిగిన ఈ ప్రాంతాన్ని సుదీర్ఘ నిఘా అనంతరం ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ స్పష్టం చేసింది.

# జి.ఓ.నెం.21ని రద్దు చేయాలి : సి.ఐ.టి.యు డిమాండ్

జి.వో నెంబర్ 21ని తీసుకువచ్చి ఆటో డ్రైవర్ల పై అధిక పెనాల్టీలు వేస్తున్నారని, వెంటనే రద్దు చేయాలని, ఓలా, ఉబర్,రాపిడో,యాప్ లను వెంటనే రద్దు చేయాలని, సి.ఐ.టి.యు ఆటో కార్మిక సంఘం నాయకులు బి.వి.రమణయ్య డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ పిలుపు లో భాగంగా శుక్రవారం రోజు నెల్లూరు జిల్లా గూడూరు సి.ఐ.టి.యు ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆటో కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేష్ గారు పాదయాత్రలో భాగంగా మేము అధికారంలోకి వస్తే, ఆటో కార్మికుల కడుపు కొట్టే జీ.వో నెంబర్ 21న రద్దు చేస్తామని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని పలు హామీలు ఇవ్వడం జరిగిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ కార్య రూపం దాల్చలేదని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటో, రవాణా రంగ డ్రైవర్లు కు ఏదైనా ప్రమాదం జరిగితే సంక్షేమ బోర్డు వారి కుటుంబాన్ని, పిల్లల చదువులకు, ఆదు కోవడమే కాకుండా వైద్య ఖర్చులకు ఉపయోగపడుతుందని, వెంటనే




సంక్షేమ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. "అవినీతికి అడ్డాగా" మారిన (ఏ. టి.సి) సెంటర్ ను రద్దు చేయాలని,(ఏ.టి.సి) సెంటర్లను రవాణా రంగా అధికారుల "పర్యవేక్షణలో నిర్వహించాలని" ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ మార్కెట్ సెంటర్ స్టాండ్ అధ్యక్షులు బి.రమేష్, తిక్కవరం,చింతవరం స్టాండ్ల, కమిటీ సభ్యులు ఏ.శ్రీనాథ్,ఐ. పెంచలయ్య,సి. హెచ్.శ్రీకాంత్, విందూరు స్టాండ్ అధ్యక్షులు వి. భాస్కర రెడ్డి,పి. శివ,ఎస్.డి.మస్తాన్,ఎన్. కోటయ్య,ఓజలి స్టాండ్ అధ్యక్షులు ఎస్.కె.మహబూబ్ బాషా,కల్లూరు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులసంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి..!

**-సీ ఐ టి యు డిమాండ్.కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా.**



**నెల్లూరు సిటీ.. మార్చ్. 6(విజ్ఞాన్ పత్రిక ప్రతినిధి )...**
.రాష్ట్రము లోని ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్య ల పరిష్కారం కు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు ఆటో డ్రైవర్లు ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు రాజా మాట్లాడు తూ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారాని దాని ని నిలబెట్టుకోవాలని కోరారు ఈకార్యక్రమం లో జిల్లా కార్యదర్శి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆనందంలోనే అందం

నిజమైన అందం
ఆనందంలోనే ఉంటుంది
ఎప్పుడూ తరగని ఆనందానుభూతితో
జీవించడం అనే సుగుణం
మనిషి నైజం అందరితోనూ సరదాగా
గడపడం అలవాటు చేసుకోవాలి.

నవ్వు మనిషిలోని ఒత్తిడిని
దూరం చేసి ప్రశాంతంగా
ఉండేలా చేస్తుంది
ఎల్లప్పుడూ నవ్వుతూ ఉండడం
అనేది వివేకానికి ప్రతీక
ప్రపంచంలో ఉన్న ధనం కన్నా
చిన్న చిరునవ్వు మిన్నా
ఎప్పుడూ నవ్వుతూ
నవ్విస్తూ ఉండడం ఒక కళ.

నవ్వులో ఆరోగ్యం
నవ్వులో ఆనందం
నవ్వులో ఐశ్వర్యం దాగిన్నాయి
నువ్వు నవ్వితే
ఈలోకమంతా నవ్వుతుంది.

నవ్వు ఆనంద రేఖల్ని విరజిమ్మి
మనచుట్టూ ఉండే వాతావరణాన్ని
మరింత జీవయోగ్యంగా చేయగలదు
నవ్వు ఒక కాంతి పుంజంలా
మీ అంతరంగంలోకి చొచ్చుకుపోయి
లోపల ఉన్న అంధకారాన్ని తొలగించి
ఆత్మానందాన్ని కలిగిస్తుంది.

నవ్వు మీ జీవన యానంలో
సుదూర తీరాలకు చేర్చడానికి
కావలసిన ఒక అవశ్యక అంశం
కష్టాలు ఎదురైనా
ఎప్పుడూ నవ్వుతూ ఉంటే
అటువంటి వాళ్ళను
అదృష్టవంతులుగా చెబుతారు
అందుకే.... మీరు ఎల్లప్పుడూ
చిరునవ్వు చిందిస్తూ ఇతరులకు
కూడా సంతోషాన్ని పంచండి.



**రచన : కె.మురళీమోహన్ రాజు**
**నెల్లూరు.**
**చరవాణి : 9866179385**

# వైభవంగా రంగడు తెప్పోత్సవం



తరలి వచ్చిన భక్త జనం... తల్పగిరి రంగనాద స్వామి వార్షికోత్సవ లు అత్యంత వైభవం గాజరుగుతున్నాయి శుక్రవారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత రంగనాద స్వామి వార్లు తెప్పోత్సవం జరిగింది... పెన్నా నదిలో ఈ వేడుకజరిగింది.. శోభాయమానంగా అలంకరించిన తెప్పోత్సవం తిలకించేందుకు భక్తులు తరలి వచ్చారు...... దేవాదాయ శాఖ, రెవిన్యూ, పోలీస్, యన్ డి ఆర్ యస్,బృందాలు పర్యవేక్షణ చేశారు...

# బుర్రా మధుసూదన్ యాదవ్‌కు వివాహ ఆహ్వాన పత్రిక అందజేత



**కందుకూరు (విజ్ఞాన్ రిపోర్టర్ )**
కందుకూరు: కందుకూరు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదర రమేష్ బాబు తన కుమారుని వివాహ మహోత్సవ ఆహ్వాన పత్రికను మాజీ శాసనసభ్యులు మరియు కందుకూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ కు అందజేశారు శుక్రవారం కందుకూరులోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధుసూదన్ యాదవ్ ను కలిసిన రమేష్ బాబు, తన కుమారుని పెళ్లికి తప్పకుండా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ శుభలేఖను అందించారు. ఈ సందర్భంగా మధుసూదన్ యాదవ్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# " శ్రీ గాయత్రి లో తల్లిదండ్రులకు పాదపూజ మహోత్సవం "



గూడూరు లోని శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా సాంప్రదాయ పద్ధతులతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థులకు తల్లిదండ్రుల ప్రాముఖ్యత తెలియజేయడం, తల్లిదండ్రుల పట్ల వినయం, విధేయత , ప్రేమ వ్యక్తపరచడం, తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞత భావం పెంపొందించాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అలాగే మన పురాణాల ప్రకారం విద్యార్థులకి తల్లిదండ్రుల దీవెనలు విశేష ఫలితాన్ని ఇస్తాయి. శ్రీ గాయత్రి స్కూల్ ముందు నుంచే నాలెడ్జ్ వాల్యూస్ లీడర్షిప్ అనే కాన్సెప్ట్ తో ముందుకు వెళుతూ ఉంది . వాల్యూస్ కాన్సెప్ట్ లో భాగంగా ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు హాజరై విజయవంతం చేసినందుకు తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాలలో నైనా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి.

**-కె.అజయ్ కుమార్ సి.ఐ.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డిమాండ్...**



రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో భాగంగా శుక్రవారం నుండి మున్సిపల్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం నెల్లూరు జిల్లా గూడూరు మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట మున్సిపల్ మహిళా కార్మికులు, రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి.ఐ.టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కటారి అజయ్ కుమార్ పాల్గొనడం జరిగింది. ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు ముగింపు లోనైనా మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలని, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సందర్భంగా ఉద్యోగాలు పర్మినెంట్, ప్రభుత్వమే జీతాలు చెల్లించాలి, జీ.వో ఆర్.టి.సి నెంబర్ 1615 ప్రకారం పి.ఆర్.సి జీతాలు చెల్లింపు, కరువు బత్యం, మధ్యంతరభృతి, ఇంజనీరింగ్ కార్మికులకు టెక్నికల్ జీతాలు, పదవి విరమణ వయసు 62 ఏళ్లకు పెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్,గ్రాడ్యుటి, పిల్లలకు ఉద్యోగాలు, కార్మికులకు సంక్షేమ పథకాలు, ఎన్.ఎం.ఆర్,బదిలీ, కోవిడ్, డైలీవేజ్,ఎం-బుక్, అడిషనల్ వర్కర్స్, క్లాఫ్ డ్రైవర్లకు సమాన పనికి సమాన వేతనం, తదితర డిమాండ్ల పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రాష్ట్ర నాయకులు ధారా కోటేశ్వరరావు,జిల్లా కార్యదర్శి ఆర్.ఎం.సునీల్ కుమార్, మహిళ నాయకులు, కార్మికులు కె. పెంచలమ్మ,డి. మణెమ్మ, జి.మేరీ,ఎం.జయమ్మ,పి. పెంచలమ్మ,ఎన్.వెంకటరమణ, గూడూరు పట్టణ సి.ఐ.టి.యు ప్రధాన కార్యదర్శి బి.వి. రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో కొత్త సారది

## టీటీడీ ఈవోగా బాధ్యతలు చేపట్టిన ముద్దాడ రవిచంద్ర...!





**-బంగారు వాకిలి చెంత శాస్త్రోక్తంగా ప్రమాణ స్వీకారం..!**
**-సామాన్య భక్తునిగా సేవలందిస్తానన్న నూతన ఈవో..!**
**-దర్శనం, వసతి, ప్రసాదాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి..!**

**తిరుమల, మార్చి 06** కలియుగ వైకుంఠం తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గా సీనియర్ ఐఏఎస్ అధికారి ముద్దాడ రవిచంద్ర శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే ఈ పదవిలో ఆయన నేటి నుండి తన సేవలను ప్రారంభించారు. ఉదయం 7.34 గంటల సుముహూర్తాన శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి చెంత స్వామివారి సాక్షిగా ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. బాధ్యతల స్వీకారం అనంతరం ముద్దాడ రవిచంద్ర దంపతులు మూలవిరాట్టును దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో ఆలయ పండితులు వారికి వేద మంత్రాలతో ఆశీర్వచనం అందజేశారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరి వారికి స్వామివారి తీర్థప్రసాదాలను, శ్రీవారి పటాన్ని అందజేసి గౌరవించారు. అనంతరం ఆయన టీటీడీ పాలక మండలి సభ్య కార్యదర్శిగా కూడా బాధ్యతలు చేపట్టారు. దర్శనానంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడిన ఈవో రవిచంద్ర తన భవిష్యత్ ప్రణాళికలను పంచుకున్నారు. నేను ఈవోగా కాదు, స్వామివారికి ఒక సామాన్య భక్తుడిగా సేవ చేస్తాను. భక్తులందరికీ సంతృప్తికరమైన, త్వరితగతిన దర్శనం కల్పించడమే నా ప్రథమ కర్తవ్యం" అని ఆయన పేర్కొన్నారు. గత నెల రోజులుగా తిరుమలలో భక్తుల రద్దీ, క్యూ లైన్ల నిర్వహణ, వసతులు వంటి అంశాలను సాధారణ భక్తుడి కోణంలో పరిశీలించానని, ఆ అనుభవంతోనే మార్పులు చేపడతానని తెలిపారు. భక్తుల నుండి వచ్చిన సలహాలను తానే స్వయంగా పరిశీలించి, తిరుమలలో ఒక గొప్ప ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించేలా ప్రసాదాల నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక నిఘా ఉంచుతామని హామీ ఇచ్చారు. నూతన ఈవో ఆధ్వర్యంలో టీటీడీ పాలనలో మరిన్ని పారదర్శక చర్యలు చేపట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సామాన్య భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండకుండా ఆధునిక సాంకేతికతను ఉపయోగించి దర్శన సమయాన్ని తగ్గించడం. టికెట్ల జారీ, గదుల కేటాయింపులో పైరవీలకు తావు లేకుండా ఆన్‌లైన్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం. ప్రపంచవ్యాప్తంగా హిందూ ధర్మ ప్రచారాన్ని మరింత విస్తృతం చేయడంపై ఆయన దృష్టి సారించనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఉన్నతాధికారులు, ఆలయ అర్చకులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ దేవరకొండ సుజాత అశోక్తనిఖీలు



**నెల్లూరు సిటీ. మార్చి.. 6/(విజ్ఞాన్ పత్రిక ప్రతినిధి ).**
నెల్లూరు నగర మేయర్ దేవరకొండ సుజాతా కార్పొరేషన్ కార్యాలయం లోని పలువిభాగాల ను శుక్రవారం తనిఖీ చేశారు మొదట గా ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, హెచ్ సెక్షన్, లీగల్ సెల్, అకౌంట్స్, పి.జి.ఆర్.ఎస్, పురసేవ, నక్ష ప్రాజెక్టు, కమాండ్ కంట్రోల్ సెంటర్ తదితర విభాగాలలో జరుగుతున్న విధులను అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విభాగాలవారీగా నిర్దేశించిన సేవలను సమయంలోపు పూర్తిచేయాలని, కార్యాలయానికి విచ్చేసే ప్రజలకు పనివేళల్లో అందుబాటులో ఉండాలని సిబ్బందికి మేయర్ సూచించారు. ప్రజలనుంచి అందుకున్న ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో విచారించి నిర్దేశించిన గడువులోగా శాశ్వత పరిష్కారం అందించేందుకు కృషి చేయాలని మేయర్ సూచించారు..

